# నాకు నచ్చిన కథ — వెన్నెల ముగ్గు

నాకు నచ్చిన కథగురించి పాఠకులు విశ్లేషణ రాసి పంపితే ప్రచురిస్తాం. తగిన విశ్లేషణకు పారితోషికం ఉంటుంది

ఈ కథ నేను దాదాపు తొమ్మిదేళ్ల క్రితం చదివాను. కాని ఇప్పటికీ మరిచిపోలేను. అంతకుముందు కాని ఆ తర్వాత కాని ఆ రచయిత్రి రచనలు మరేమీ చదవలేదు- మొన్న ఏప్రిల్ ఆహ్వానంలో చలంగారి కథపై ప్రశంస తప్ప! కేవలం ఒక్క రచనతో పాఠకులనలా ఆకట్టుకోవడం ఏ రచయితకైనా గర్వకారణమే కదా!

నాగరికతతో పాటూ మానవ సమాజం, చరిత్ర, సాహిత్యం, ఆర్థిక స్థితిగతులూ అన్నీ మారుతున్నాయి. అలాగే విలువలూ, సంబంధాలూ కూడా. విస్తరిస్తున్న సంక్లిష్టత, యాంత్రికతల మధ్య మనుషులు అనుభూతినీ, స్పందననీ కోల్పోతున్నారు. అసంతృప్తితో జీవితాలు గడిపేస్తున్నారు. ఈ జీవనవేగం, తద్వారా వచ్చే యాంత్రికతా, మానసికానందం లేకపోవటం, దెబ్బతినే మానవ సంబంధాలూ ఈ విషయాలన్నీ ఒక భిన్న ఇతివృత్తంలో నిబిడీకృతం చేసి చక్కని శైలితో, మనసుని హత్తుకునే శిల్పంతో, ఆలోచన రేకెత్తించే పదునుతో, హృదయాన్ని స్పందింపజేసేలా మృదువుగా చెప్పిన కథ "వెన్నెలముగ్గు."

రాజు సంధ్యల పెళ్లి జరిగి మూడు సంవత్సరాలు అవుతోంది. జీవితం ఇద్దరికీ రొటీన్ అవుతోంది. చిన్న, చిన్న కలహాలు, కలతలు ప్రారంభం అయ్యాయి. ఇది గమనించి సంధ్య దిగులు చెందుతోంది. అలాంటి తరుణంలో ఆమె స్నేహితురాలు వీధిలో కలిసి తామూ అదే ఊళ్ళో ఉంటున్నట్లూ, సినిమాకి బయల్దేరినట్లూ చెప్పి వీళ్ళనీ రమ్మంటుంది. ఆ మూడుగంటల్లో వాళ్ళని గమనించి తాముకోల్పోతున్నదేంటో తెలుసుకుంటుంది సంధ్య. తమ జీవితంలోకి నిశ్శబ్దంగా వస్తున్న యాంత్రికతనీ, "పట్టించుకోకపోవటం" అనే గుణాన్నీ తరిమేయాలని నిశ్చయించుకుంటుంది.

గతం విత్తనానికి వచ్చిన వర్తమానం కొమ్మలు చిగురుతొడిగితేనే భవితపూలు పూసేది. అప్పుడే అడుగిడిన జీవితం అయిపోతుంటే-- కొద్దిగా వికసిస్తున్న భావాలు, స్వల్ప జీవితానుభవం, జీవితంపై ఆశలు, అనుభూతి పట్ల మమకారం ఉన్న మధ్యతరగతి భావుకురాలు తన దాంపత్య జీవితంలో మొదట్లోనే ఎదురైన ముఖ్యమైన సమస్యని ధైర్యంగా ఎదుర్కొని, సున్నితంగా పరిష్కరించుకున్న వైనాన్ని రచయిత్రి అత్యంత సహజంగా, సుందరంగా చెప్పారు.

ఏ తర్కానికీ అందని, ఏ శాస్త్రీయ చర్చలకీ చెందని మానవీయమైన అనుబంధాలనీ అనుభూతులనీ, స్పందననీ అపురూపంగా పదిలపరచుకోవాల్సిన అవసరం గురించీ రచయిత్రి ఇంత చిన్న ఇతివృత్తం పరిధిలో, అంత చిన్న పదాల కూర్పులో చిత్రించిన తీరు అన్నింటికంటే అద్భుతం.

ముదిగొండ కౌముది

---

# వెన్నెలముగ్గు

## వాడ్రేవు వీరలక్ష్మీదేవి

భార్యా భర్తల మధ్య అనుబంధం అలవాటయితే, జీవితం చిరాగ్గా వుంటుంది. నిత్యనూతనంగా వుండాలంటే జీవిత ప్రాంగణంలో వెన్నెల ముగ్గులు తీర్చుకుంటూ వుండవలసిందే:

సంధ్య నలిగిపోతోంది - వెలుగు రేఖలకూ, చీకటి ఛాయలకు మధ్య, ఈ రోజు కొత్తగా కాదు. చాలాకాలం నుంచి, అరచేతిని చెంపకి ఆన్చి ఆలోచనలో ఉన్న సంధ్య ఆ అరచేతి చూపుడు వేలితో చెవినున్న జూకాని పరధ్యానంగా కదుపుతోంది.

ఆలయంలో చిరుగాలికి మ్రోగే ధ్వజస్తంభపు చిరుమువ్వల సవ్వడి. ఎర్రరాళ్ళూ - ముత్యాలూ కలిపి ముచ్చటగానూ, ముచ్చటపడీ చేయించుకున్న జూకాలు, కొత్తలో ఆ జూకాలతో తన మొహంలోని వెలుగుల్ని ఎన్ని మొహాల్లో చూసింది తను-!! కదుల్తున్నప్పుడూ - కదలనప్పుడూ కూడా మెరుపులే! ఇప్పుడు తన మొహంలో వాటి అందం కలిసిపోయిందోలేదో, కానీ ఇదివరకటిలా మాత్రం కనపడ్డంలేదు, చేయించినప్పటినించీ విడవకుండా పెట్టుకునే వుంది.

సంధ్యకి తెలీకుండానే వెలుగు తగ్గిపోయి క్రమంగా చీకటిపడిపోయింది. ఉలిక్కిపడి చుట్టూ చూసింది. అంతా చీకటిగా వుంది. అలవాటైన డాబా మెట్ల మీంచి మెల్లిగా కిందకి దిగొచ్చేసింది.

కరెంట్ పోయిందిలా వుంది ఇల్లంతా చీకటి. తడుముకుంటూ వెతగ్గా కాస్సేపటికి అగ్గిపెట్టె దొరికింది. లైట్ వెలిగించింది. గదంతటినీ క్షణంలో చల్లటి వెలుగు తాకింది. చిన్న చిన్న వస్తువులూ- పెద్దపెద్ద నీడలూ:

బీరువా మీద పెట్టిన రాజుదీ, తనదీ ఫొటోలున్న డబుల్ ఫ్రేం. రోజూ చూస్తున్నదే! గోడమీద పడిన నీడలో గమ్మత్తుగా వుంది- సగం తెరిచిన ఆలయం తలుపుల్లాగ.

గాలి లేదు. ఉక్కగా వుంది అని వీధి తలుపు తీసి అరుగు మీదకొచ్చింది. వీధి వీధంతా చీకటి. ఇళ్ళున్న చోట చిన్నచిన్న వెలుగు గుర్తులు. గేట్ తీసిన చప్పుడయింది. రాజు సైకిల్ నడిపించుకుంటూ లోపలికొచ్చి స్టాండ్ వేసి వెనక్కి వెళ్ళి గేట్ వేసి వచ్చాడు. సైకిల్‌ని ఈజీగా అరుగుమీదకెక్కించి లాక్ చేస్తూ సంధ్యని చూశాడు.



పల్చటి వెలుతురులో గోడమీద పడిన సంధ్య నీడ - పొడుగ్గా మూక్కా - అదీమా గమ్మత్తుగా వుంది.

"ఎంత సేపయిందీ కరెంట్ పోయి" లోపలికి నడుస్తూ అడిగేడు.

"ఊరంతా పోలేదా?"

"ఉహూc."

రాజు చేతిలో తాళం చెవులూ పెన్నూ తీసుకుని పొరుగులో పడేసి వెనక్కి తిరిగేసరికి రోజూలా వెంటనే బట్టలు మార్చేసుకోవడంలేదతను. కిటికీ దగ్గరకెళ్ళి పడక్కుర్చీలో తీరిగ్గా కూర్చుంటూ కనిపించేడు.

"ఏమిటీ అలవాటు విరుద్ధమైన పని ఈ రోజు" అనుకుంటూవరండావైపు రెండడుగులు వేసినదల్లా ఆగిపోయింది.

మళ్ళీ పిలిచాడు.

"సంధ్యా!"

తలతిప్పి చూసింది. కిరోసిన్ దీపపు వెలుగు ఒక పక్కగా చెంపమీదపడి మెరుస్తోంది. కొత్తగా, వింతగా కనిపించింది రాజు ఆకృతి.

మనసుమీదికి పొంగిన మత్తుకెరటం.

రాజు కాళ్ళ దగ్గర కింద కూచోవాలనిపించింది అతన్ని ఆనుకుంటూ. క్షణంలో సగంలో ఆమె రాజు వడిలో వుంది.

"ఎంత హాయిగా వుందీ! ప్రొద్దుట కసిరేసి- చిరాకుపడి వెళ్ళిపోయిన రాజు వడిలో ఇప్పుడెంత హాయి!"

అలా తల నిమురుతూ వుండిపోయాడు. నొక్కు నొక్కులుగా వున్న ఆమె జుట్టుని తన అరచేతులతో నిమురుతూ వుంటే గొప్ప హాయిగా వుంది. నొక్కు వున్నచోట తగలకుండా నొక్కు లేనిచోట తగుల్తూ గిలిగింతలు పెట్టినట్టు.

పొద్దుట సంధ్యమీద చిరాకుపడ్డాడు. అప్పటినుంచీ అశాంతిగానే వుంది అతనికి. సాయంత్రం అయిన దగ్గిర్నించీ మరీనూ-

ఎప్పుడు చూస్తావా! అనిపించింది. సంధ్య తప్పేంలేదు అనవసరంగా తనే కసురుకున్నాడు.

'ఉదయం జరిగిన దానికి కోపంవద్దేం' కంఠంనిండా లాలన.

మౌనంగా వుండిపోయింది. అవును రాజు తిట్టేడు. కసిరేడు.

ఆ కంఠంలో కాఠిన్యం అసలా కంగారులో తనే చూడలేదు.

టైంలేదు. ఆఫీస్‌కి వెళ్ళిపోయే హడావిడి కాఫీ కప్పుతో బల్లమీద పెట్టేసి తన హడావిడిలో వుండిపోయింది. రాజు తాగేసి వుంటాడనుకుని తీరా తాళాలకోసం వెతుక్కుంటూ అతను కంగారుపడుతుంటే తను గబుక్కున వెళ్ళడంలో చూసుకోలేదు.

కాఫీ రాజు పేంట్ నిండా, షూ మీంచి జారుతో - "చర్" మని కోపం వచ్చేసిందతనికి. మార్చే టైం లేదు. పేంట్ మీంచి దులిపేసుకుని చెప్పులేసుకుని వెళ్లిపోయేడు.

నిజమే. తర్వాత కోపమే వచ్చింది. ఇందాకటి దాకా కూడాను. కానీ ఇప్పుడేమిటీ? ఇంత హాయిగా ఉందీ? మరీ రాజు ఇలా ఈ మసక వెలుతురులో తనకి మాత్రమే వినిపిస్తున్నట్టు చెప్తున్న ఈ అనుభూతి-?!!

గప్పున లైట్లు వెలిగాయి

"కరెండ్ వచ్చేసింది లే" అంటూ రాజు ఆమెని తప్పించి కుర్చీలోంచి లేచాడు.

తెలుగు కథ అంతర్జాతీయ స్థాయిలో తన కీర్తి పతాకను ఎగురవేసిందనే సత్యం సాహిత్యాభిమానులందరికీ తెలిసిందే. ఆనాటి నుండి ఈనాటి వరకు మనకు మంచి కథలకు కొదవలేదు. సాహిత్యపు విలువల్ని జీవితపు విలువల్ని ప్రతిబింబించే ఆనాటి ప్రసిద్ధ కథకుల కలం నుండి జారిన పసిడి తునకల వంటి కథల్ని ఏరి ఈతరం వారికి అందించి, వాటి విలువల్ని విశ్లేషించే ప్రయత్నమే ఈపాతకథ పరిచయం.

బట్టలు మార్చుకుని లుంగీతో పెరట్లో లైట్ వేసుకుని నూతిదగ్గిర కెళ్ళి పోయాడు.

మంచికల వస్తోంటే ఎవరో తట్టి లేపేసినట్లయింది. లేవాలనిపించలేదు. ఆ పడక్కుర్చీని ఆనుకుని అలాగే కింద కూర్చుండిపోయింది. ఇదివరకయితే తనూ కూడా వెళ్ళేది టవల్ తీసుకుని. తను కబుర్లు చెప్తుంటే రాజు మొహం ఎన్నిసార్లు రుద్దుతున్నాడో ఇద్దరికీ తెలిసేదికాదు. అర గంట తర్వాత లోపలి కొచ్చేవారు.

ఇప్పుడు బోర్‌గా ఉంటుంది. రోజూ ఏవుంటాయి కబుర్లు?! పైగా పేంటూ, షర్టూ కొంప మునిగిపోయినట్టు రాగానే మార్చేసి ఆ అడ్డగీతల లుంగీ చుట్టేసుకుంటాడు.

ఆ లుంగీ అంటే తనకి పరమ చికాకు ఓసారి చెప్పింది కూడాను.

"అడ్డగీతల లుంగీలు- చీరలూ కొనుక్కోకూడదండీ - తాళ్ళు చుట్టుకున్నట్టు ఉంటుంది -"అని.

అలాంటివి చెప్తే రాజు గమ్మత్తుగా నవ్వుతాడు. "నేనేం కట్టుకున్నా అందంగానే ఉంటానోయ్" అన్నట్టు.

"సంధ్యా! లే! అన్నం తినేద్దాం క్విక్" మొహం తుడుచుకుంటూ లోపలికి వచ్చి కంగారు పెట్టేశాడు.

'ఇంకో అరగంటసేపు కరెంట్ రాకుండా వుంటే బావుండేది' అనుకుంటూ విసుగ్గా లేచింది.

మర్నాడు పగలంతా రాజు ఇంట్లోనే వున్నాడు. పబ్లిక్ హాలీడే. సంధ్య కూడా కూడా తిరుగుతూ వంటింట్లో సాయం చేస్తూనే వున్నాడు.

"మీరు కాస్సేపు ఆ గదిలోకిపోయి కూర్చోండి. నే నొక్కదాన్నే అయితే పది నిమిషాల్లో చేసేసుకుని వచ్చేస్తాను....." అని చెప్తున్నా వినిపించుకోకుండా.

భోజనం చేసి తలుపు వేసేసి నడవలికి వచ్చేసరికి రాజు పేపర్ చదువుకుంటున్నాడు. తను పక్కమీదవాలి ఏదో పత్రిక అందుబాటులో వున్నది తీసి చూస్తోంది. అక్షరాలు పోలిక తెలీడంలేదు. అన్నీ ఒకేలాగే కనిపిస్తున్నాయి - మసక మసగ్గా పత్రిక పక్కన పడిపోయింది.

వాలుగయింది. "అరె - ఇంతసేపు నిద్రపోయానా?" అనుకుంటూ లేచింది సంధ్య. రాజు బూట్లకి పాలిష్ చేసుకుంటున్నాడు తీరిగ్గా! "ఇంతే. సైకిల్ తుడుచుకోడానికీ, షూ పాలిష్ చేసుకోడానికీ- ఇలాంటి వాటికే ఈ ఆదివారాలూ- సెలవులూ రాజుకి"-



ఇద్దరు ఆడవాళ్లు మాట్లాడుకుంటున్నారు.

"ఏవండోయ్ వదినగారూ! అసలు విషయం చెప్పడం మరిచిపోయాను. మా ఆయన పుట్టిన రోజు, నా పుట్టిన రోజు ఒకేసారి వచ్చాయి"

"ఆс అందులో విచిత్రం ఏవుందిలెద్దురూ! మా ఆయన పెళ్ళి నా పెళ్ళి ఒకేసారి జరిగింది తెలుసా!"

-శర్మ

చిరాగ్గా, బద్దకంగా వుంది, మళ్ళీ రొటీన్ అనుకుంటున్నదల్లా పనిమనిషి పిలుపుతో లేచింది. వంటింట్లోకి వెళ్తూన్న సంధ్యని వెనకగా చూస్తూ అనుకున్నాడు రాజు.

"ఏమిటీ మరీ ఇంత బద్దకంగా అయిపోతోందీ అమ్మాయి! పొద్దుట స్నానంచేసి జడల్లుకోలేదులా ఉంది. పడుకోవడంలో నలిగి, రేగిపోయిన జడ వీపుకి అంటుకుపోయి ఉంది. రాత్రి పెట్టుకున్న పూలదండ వాడిపోయి సాగిపోయి వేలాడుతోంది జడ పొడుక్కి.

ఇలాక్కాదు. ఈ ఇంట్లో ఇలాగే ఉండిపోతాం." బైటకి తను వెళ్ళదు. ఇక్కడికొచ్చాక ఎవరినీ స్నేహంచేసుకోలేదు. అప్పట్లో "నాకు ఎవరూ వద్దు కామ్‌గా ఇలా ఉండనివ్వండి మనవెవ్వరూ డిస్టర్బ్ చెయ్యకూడదు-" అనేది.

లాభంలేదు ఎక్కడికైనా తీసికెళ్లాలి బూట్లు పక్కన పడేసి వెనగ్గా వంటింట్లో కెళ్ళాడు

తలెత్తి ఆమె అతని కళ్ళల్లోకి చూసింది.

* * *

చిన్ని చిన్ని జరీగళ్ళ మెత్తటి చిలకాకుపచ్చ నేతచీరలో సంధ్య రామచిలకలా మెరిసిపోతోంది. ఇంటికి తాళంవేసి బయటికొచ్చాను.

"నడుద్దామా?"

"ఊс"

మెల్లిగా నడుస్తూ మెయిన్‌రోడ్ కొచ్చేసరికి అక్కడంతా చైతన్యం ప్రవహిస్తోన్నట్టుంది. వాళ్ళు మాత్రం మౌనంగా నడుస్తున్నారు. "తనకీ రాజుకీ మధ్య మాటలన్నీ అయిపోయినట్టనిపిస్తోంది. " ఏమిటిలాగ! సంధ్యలో మథనం.

"హలో! సంధ్యా!"

పరాగ్గా వుందేమో, ఉలిక్కిపడింది. భుజం మీద చెయ్యివేసిందెవరా అని వెనక్కి తిరిగితే గాయత్రి.

ఇక్కడికెలా వచ్చింది? ఎన్నాళ్ళయిందో చూసి చిక్కిపోయింది. అయినా కళ్ళలో మెరుపు తగ్గలేదు. నక్షత్రాలే.

"ఏమిటోయ్! అంత పరధ్యాన్నం? పతిదేవులిక్కడే వున్నారుగా! మీరే కదండీ మా సంధ్య మొగుడు. పెళ్ళిలో చూశాను. అంతే. మళ్ళీ చూళ్ళేదు" గలగలా ప్రవాహం.

"ఎప్పుడొచ్చావే? మా ఇంటికి రాలేదేం?"

"హయ్యో తల్లీ? మా వారికి ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది. నీకు తెలుసుగా. నేను ప్రైవేట్ కాలేజీ. మనం కదలడానికి లేదు. ఈ హాలీడేస్ కోసం తపస్సే అనుకో. పొద్దుటినుంచి ఒక్క క్షణం ఇవతలికి రావాలంటె పడలేదు. ఇదిగో ఆఫీస్‌కెళ్ళి ఏదో చిన్న వర్క్ వుంది. చూసి హాల్‌కొచ్చేస్తాను - థియేటర్‌కి వచ్చెయ్యమన్నారు. బయల్దేరాను. ఎక్కడికి మీరు? ఇంకెక్కడికీ? పదండి కలిసి పోదాం."

గాయత్రిని చూస్తుంటే ఆశ్చర్యంగా వుంది సంధ్యకి తను అంత కంటె హుషారుగా వుండేది. ఎందుకింత డల్‌గా వుంటోంది? కాస్సేపట్లో గాయత్రి మంత్రం వేసేసింది.

సంధ్య మధ్యలో సడన్‌గా కబుర్ల మధ్య నించి రాజుకోసం చూసింది. కొంచెం వెనకగా నడుస్తున్నాడు. తామిద్దరూ ముందు కొచ్చేసేరు.

"మీ రాజుది మంచి పర్సనాలిటీ సంధ్యా" కాంప్లిమెంట్.

వెనక్కి తిరిగి చూసింది. పెద్ద పెద్ద గీతల షర్టులో హుందాగా నడిచి వస్తున్నాడు.

థియేటర్ కొచ్చేశారు. చాలా హడావిడిగా వుంది. హాలిడే క్రౌడ్.

కళ్ళతో వెతికేస్తోంది గాయత్రి. దొరకలేదులా వుంది. సీరియస్‌గా అయిపోయింది. కబుర్లు బంద్.

"చూడు సంధ్యా! ఈయనింకా రాలేదేమిటి-?"

గేట్ మీదే రెండు కళ్లూ వదిలేసింది.

"వస్తారులే కొంచెం లేటయ్యుంటుంది. మనం లోపలికెడదాం! రా!"

"వద్దే, నీకు తెలియదు. తీరా వచ్చి ఆయన నాకోసం వెతికేసుకుంటారు. ఒక్క క్షణం ఆయన డిసప్పాయింటయినా నాకు బెంగగానే వుంటుంది."

సంధ్యకి గమ్మత్తుగా వుంది. అన్నట్టు రాజేమయినట్టూ? పక్కన చూసింది. లేదు. దూరంగా అయిదారుగురు. స్టూడెంట్స్‌లా వున్నారు. చుట్టూ చేరి వింటున్నారు. రాజు వాళ్ళని మంత్రించేస్తోన్నట్టు ఏవో హుషారుగా కబుర్లు చెప్పేస్తున్నాడు. మధ్య మధ్యలో యెడం చేత్తో క్రాఫ్ పైకి సున్నితంగా సర్దుకుంటూ బహుశా క్రికెట్ ఫ్రెండ్స్ అయి వుంటారు.

తనకీ కబుర్లంటే పరమబోర్. వినదు. కానీ అలా దూరంనుంచి రాజుని చూస్తుంటే వింతగా, అంత ముద్దుగా వున్నాడేమిటి? హఠాత్తుగా రాజు మీద గొప్ప ఇష్టం వచ్చేసినట్టయిపోయిందామెకు.

ఆ కొత్త రోజుల్లో, సెలవు రోజుల్లో తను తీరిగ్గా పడుకునుంటే ఆ మంచానికి ఆనుకుని గచ్చుమీద కూచుని ఇలాగే రకరకాల కబుర్లు చెప్పేవాడు. తను ఏం చెప్పినా యిష్టంగానే వుండేది. ఆ కొత్తదనం పోడానికి కారణమేమయ్యుంటుంది?

లోపలికెళ్ళి కూర్చున్నారు. గాయత్రి తనని వదిలేసింది. వాళ్ళాయనవేపు వాలిపోయి కూర్చుని ఒకటే మాట్లాడేస్తోంది. అసలు సినిమా చూడ్డానికొచ్చిందా?

తనకి తెలియనిదేదో దానికి తెలిసినట్టనిపిస్తోంది.

రాజు మాత్రం సీరియస్‌గా పిక్చర్ చూస్తున్నాడు. పక్కకి తిరిగి చూసింది. సన్నటి వెలుతురు రాజు చెంప మీద పడి ముక్కుమీది వాడికి నిలవలేక జారిపోతోంది. విశాలమైన నుదిటి మీద పడి చిట్లిపోతోంది. తడిగచ్చుమీద పడి చిట్లిన వెన్నెలలా.

"ఒక్కసారి ఆ చెంపమీద వెన్నెలని వేలితో స్పృశిస్తేనో!"

రాజు సర్దుకు కూర్చోడంలో పక్కకి చూసేడు.

"ఏమిటీ? సినిమా చూడు."

రాజు కళ్ళు మెరుస్తున్నాయి. సర్దుకు కూర్చోవడంలో అతని చెయ్యి తగిలింది సంధ్యకి. ఝుల్లుమంది మనసు.

అల్లురామలింగయ్య హోమియోపతి వైద్యుడు కూడాను.

అతడు సెట్టులో బిజీగా వుంటే- బాలకృష్ణగబగబా ఆయన దగ్గరకొచ్చి "గురువుగారూ నాకు గురక ఎక్కువై పోతున్నదండీ- గదిలో పడుకుంటే నా గురకకు నాకే మెలుకువ వచ్చేస్తోంది. ఏం చెయ్యమంటారు. ఏం మందిస్తారు" అనడిగాడు.

దానికి రామలింగయ్య నిర్లిప్తంగా ఇలా అన్నాడు.

"దానికేం మందూలేదయ్యా, ఓ పని చెయ్యి- లేచి వెళ్లి మరో గదిలో పడుకో- తలుపేసుకొని" అన్నాడు.

-మేడిశెట్టి



ఇంత కొత్తగా ఉందేమిటి? రాజు స్పర్శ తనకి-?

ఆ రాత్రి ఇంటికి వచ్చాక సంధ్య నిలువెల్లా చైతన్యమూ, ఉత్సాహమూను.

"అప్పుడప్పుడు కాదు, తరచుగా సంధ్యని సినిమాకు తీసుకెళ్తూ వుండాలి." రాజు నిద్రపోతూ అనుకున్నాడు.

* * *

రోజులు మెల్లిగా నడుస్తున్నాయి. ఈ పదిహేను రోజులూ "సంధ్యా" సమయాలన్నీ చిరాగ్గ రాత్రిని చేరాయి. వారం రోజుల వెన్నెల రాత్రులూ బెంగగా డాబా మీద పడుకున్నాయి.

వంట చేస్తూనూ, నిద్రపోతూనూ, అడ్డచారల లుంగీ వదలని రాజుతో గడుపుతోనూ మధ్యలో మళ్ళీ మామూలు చిరాకు, నిస్సారంగా గడుస్తోంది కాలమని.

ఆ రోజుల్లో సాయంత్రాలు ఎంత హాయిగా వుండేది తను! ఎప్పుడూ అలంకరించుకోడానికే సరిపోయేది. సాయంత్రం పూట కాస్త మొహం కడుక్కోడానికి కూడా విసుగ్గా వుంటోందిప్పుడు.

రాజు ఎప్పుడో రాత్రి ఎనిమిది దాకా రాడు.

అప్పట్లో సాయంత్రమయితే ఇంట్లో వాలిపోయేవాడు. అలాంటిది మళ్ళీ పెళ్ళినక ముందు లాగే ఆ గేమ్స్‌లో పడిపోయేడు.

ఆలోచిస్తూ మడతపెట్టిన చీరలో పల పెడదామని బీరువా తాళాలకోసం చూసింది. బీరువా మీద లేవు. సొరుగులో లేవు. గబగబా ఇల్లంతా వెతికింది. "ఏమయ్యేయి? రాజుగానీ జేబులో వేసుకు వెళ్ళిపోయేడా? డబ్బు కూడా లోపలే వుండిపోయింది. కరెంట్ బిల్ కట్టించాలి. ఈ రోజే లాస్ట్ డే ఎలాగ?"

గబగబా చీర కట్టుకొని తాళాలు వేసి రాజు ఆఫీస్‌కి బయల్దేరింది. ఎండ-అలవాటులేని నడక - అలుపొచ్చేసింది ఆఫీసులో అడుగుపెట్టేసరికి.

టైపిస్ట్ ఇందిర చూసి "ఏమండోయ్! రాజుగారూ! మీ మిసెస్ మన ఆఫీస్ పావనం చేశారు."

అందరి కళ్ళూ రాజు చూస్తున్న వేపు వాలాయి. రాజు గబగబా వచ్చి "ఏమిటి సంధ్యా? రా? ముందు కూర్చో!" అని గబగబా ప్యూన్‌ని పిలిచి కూల్‌డ్రింకు కోసం పంపించాడు..

చాలా బిజీగా వున్నట్టున్నాడు. షర్ట్ ఫుల్ స్లీవ్స్ వెనక్కి లాగి ఏదో చకచకా రాసేస్తున్నట్టున్నా. తనని చూసి మానేసినట్టు గుర్తుగా ఆ పెన్ తెరిచి అక్కడే పెట్టేసి వుంది. ఫుల్ హేండ్స్‌కి అలా మోచేతి దాకా వెనక్కి లాగితే గమ్మత్తుగా వున్నాయి.

వచ్చిన పని చెప్పింది.

"అరె! తాళాలు నా దగ్గరే ఉన్నాయే" గబగబా వెతికి పేంట్ జేబు లోంచి తాళాలు తీసి చూసుకుంటూ అన్నాడు.

"వెళ్తాను" లేచింది.

"కూర్చో! ఒక్క నిముషం వెళ్దువుగాని. కొంచెం అర్జంటువర్క్" అని లేచి ఒక అయిదు నిముషాలపాటు ఆఫీసులో బొంగరంలా కనిపించాడు.

మెల్లిగా యిందిర అంటోంది. "మీవారు మా ఆఫీస్‌కే అందమండీ ఆయన లేకపోతే అసలు ఆఫీసు నిద్రపోతూనే వుంటుంది."

సంధ్యకి ఆ మాటల్లో నిజంతో పాటు ఇందిర కళ్ళలోని రాజు మీది ఇష్టమూ కనిపించేసింది.

కూల్‌డ్రింక్ త్రాగించి గేట్ దాకా వచ్చి "పిచ్చీ! ఎండలో వచ్చావా?" అని రిక్షా ఎక్కించాడు.

రాజుని వదిలి రావాలనిపించలేదు. ఇంకాసేపు అక్కడే కూచోవాలనిపించింది. ఇదేమిటీ ఇలాగా? సాయంత్రం ఇంటికి వచ్చేస్తాడుకదా! అని నవ్వుకుంది. అసలు తన మనసేమిటో తనకే తెలియడంలేదు.

ఎండలో వెళ్ళిందేమో? ఇంటికొచ్చి ఫ్యాన్ గాలిలో పడుకునేసరికి తెలీకుండా నిద్ర పట్టేసింది. మెలుకువ రాగానే మధ్యాహ్నం జరిగిన సంగతి-నిజమా? లేక పోతే నిద్దట్లో వచ్చిన కలా? అనిపించింది. వేసవి సాయంత్రాలు తలంటి పోసుకోవడం తనకెంత ఇష్టమో! ఈ మధ్య మానేసిందిగానీ, గులాబీ రంగు సన్నటి జరీ అంచున్న మెత్తని ఇస్త్రీ చీరలో వరండా

మెట్లమీద కూర్చుని తననింతగా నిలవని వ్వని సాయంత్రం గురించి ఆలోచిస్తోంది. సగం ఆరిన జుట్టు బుజాల మీదుగా జారి నేలని తాకుతోంది. సన్నటి గాలితెర తడితడిగా వున్న తలలో దూరి హాయిని కలిగిస్తోంది.

అవును. ఇప్పుడు తెలుస్తోంది. మనసు మీదున్న తెర జారినట్టయి చదువు కునే రోజుల్లో హాస్టల్లో తన ఆలోచనలూ టేస్టులూను, డాబామెట్లకి పక్కగా పెద్ద రాజుసిరిచెట్టు. ఈనెల చుట్టూ పేర్చి నట్టున్న ఆకులతో ఒత్తుగా, ఆకుపచ్చగా, చిన్న పొదరిల్లులా వుండేది. మెట్ల మీద కూర్చుంటే ఆ పొదరింట్లో వొదిగినట్టు వుండేది.

వెన్నెల రోజుల్లో, చీకటిరోజుల్లో-ఒంటరిగానూ, తన మణితోనూ కలసి ఎన్నెన్ని అనుభూతులూ, ఎన్నెన్ని కబుర్లూ ఆ చెట్టు కింద. చీకటిరోజుల్లో చుట్టూ దీపాల వెలుగులు. ఆ చెట్టు చుట్టూ గీత గీసినట్టు నీడ. చిక్కటి నీడలోని హాయి వెన్నెల రోజుల్లో ఆ ఆకుల మధ్యనించి వెన్నెల సన్నసన్నగ్గా నేలని తాకేది.

వెన్నెల ముక్కలూ, మధ్య మధ్య ఆకుల నీడలూ. ఆ చెట్టు కింద వెన్నెల పాలైనట్టు. ముత్యాలైనట్టు వెలిగేది- వల్లటి నీడలలోంచి వేరయి అలా ఆ అందాన్ని మౌనంతోనూ, కబుర్లతోనూ అనుభవిస్తున్న ప్పుడు ఆ చెట్టు కింద వెన్నెల చుక్కల ముగ్గులు పెట్టినట్టుండేదిఆరుబయట కాస్తు న్నవెన్నెల్లో ఆ అందం కనిపించేది కాదు తనకి.

నిజమే. తన రాజు తన చంద మామ అతనితో జీవితాన్ని చెట్ల కింద వెన్నెల పెట్టే చుక్కల ముగ్గుల్లా వుంచుకో వాలని తెలీలేదు తనకి. అందుకే వుండుండి కలుగుతున్న ఈఆనందానికీ రోజూ తనని ఆవరిస్తున్న నిస్సారతకీ అర్థం తెలుసుకోలేక పోయింది.

ఇందాకా ఆఫీస్‌లో మోచేతిదాకా మడి చిన రాజు షర్ట్‌ని చూస్తే తట్టింది. పెళ్ళి కాకముందు ఓరోజు తమ యింటికొచ్చి మొహం కడుక్కుంటూ అలాగే షర్టుహేండ్స్ మడిచాడు.

ఆనాడు దూరంనుంచి చూసింది. మడిచిన షర్టు పక్కనుంచి అతని బల మైన ముంజెయ్యి కనిపిస్తుంటే గుండెలో చిత్రమైన గుబులు కలిగింది.

రోజూ ఇంట్లో వంటిమీద షర్టు కూడా లేకుండా తిరిగే రాజు మూలాన్న ఆ పాత విషయం మరింత పాతబడిపోయింది.

తామిద్దరూ ఒకళ్ళకొకళ్ళు పాతబడి పోతున్నారు. అందుకే ఈ చిరాకులూ. పరాకులూను. రాజు వీటికి కూడా అల వాటు పడిపోతున్నాడు. తను మాత్రం నలిగి పోతోంది. దీన్ని ఆపాలి.

అదెలాగో తనకి తెలిసింది తేలికై పోయిందామె మనసు.

"హృదయమా! ఓ బేల హృదయమా
ఒకేసారిగా నీకింత సంతోషమా?"

చిన్నగా రాగం తీస్తున్నదల్లా ఉలిక్కిపడింది.

ఎప్పుడు వచ్చాడో వెనకాలే ఆమెని ఆనుకుని కూర్చుని ఆమె భుజంమీద తల ఆన్చాడు. ఆమె ఒడిలో మల్లెలు, రెండేసి మల్లెలు తీసి కడుతోంది. ఆమె చేతిలో దారం మూడేసి మెలికలు తిరిగి రెండేసి మల్లెల్ని హత్తుకుపోతోంది.

ఆ దృశ్యం రాజు మనసులో సున్ని తంగా తాకి అతని వళ్ళంతా పాకింది. మల్లె మొగ్గల్లోంచి విరుస్తున్న పరిమళం. సంధ్య తలలోంచి వస్తున్న పరిమళంతో కలిసి ప్రపంచమంతా నిండిపోయింది.

ఇప్పుడు సంధ్య నలుగుతున్నది వెలు గుకీ--చీకటికీ మధ్యకాదు. వెలుగు వుండ గావే ద్వాదశి వెన్నెల తెలీకుండా క్రమక్ర మంగా అలుముకుంది.










